**ప్రజల మాట ప్రగతి బాట**

**బెల్లంపల్లి**
**నియోజకవర్గం**

# నోట్ల కట్టలతో వచ్చే వారికి ఓట్లతో బుద్ధి చెప్పాలి

- తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష
- బీఆర్ఎస్‌కే ఓటు వేయాలి
- బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి : బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 17: ఎన్నికల సమయంలో నోట్ల కట్టలతో వచ్చే వారి బుద్ధి చెప్పాలని ప్రజలను బెల్లంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య కోరారు. తెలంగాణకు సీఎం కేసీఆరే శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన వంద మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్నయ్య మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా సీఎం కేసీఆర్ తనను గుర్తించి బీఆర్ఎస్ టికెట్ కేటాయించి ఆశీర్వదించారని తెలిపారు. నోట్ల కట్టలతో వచ్చే బడా వ్యాపారులను నమ్మవద్దని, స్థానికంగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వారికే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. కేవలం ఎన్నికల సమయంలో డబ్బు మూటలతో వచ్చి ఓట్లు అడగడం తప్పా వారు చేసిందేమీ లేదని ఆరోపించారు. వాళ్ల బలం నోట్ల కట్టలది అయితే నా బలం పేదల ఆశీర్వాదమని స్పష్టం చేశారు. కేవలం ఎన్నికల వేళ ఐదేళ్లకోసారి వచ్చే వ్యక్తులను బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని గుర్తు చేశారు. చెన్నూర్ లో 5, 6 సార్లు పోటీ చేసి కేవలం ఒకే సారి గెలిచి మంత్రిగా చేసిన ఆయన అక్కడి ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. చెన్నూర్‌లో చెల్లని రూపాయి ఇక్కడ ఏ విధంగా చెల్లుతుందని ప్రశ్నించారు. ప్రతి కౌన్సిలర్ తమ వార్డు పరిధిలోని సభ్యులతో కలిసి కేసీఆర్ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లాలని సూచించారు. గతంలో సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయి. కేసీఆర్ పాలనలో ఎలా ఉన్నాయనే విషయాన్ని ప్రజలకు సమగ్రంగా వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. స్థానికంగా ఉండే ఎమ్మెల్యే కావాలా హైదరాబాద్‌లో ఉండే ఎమ్మెల్యే కావాలా అనే విషయం గడపగడపకూ తీసుకెళ్లాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతమని, వాటికి సంబంధించిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో ఉన్న రూ. 1200 ను రూ. 400 తగ్గిస్తున్న విషయాన్ని ప్రతి మహిళకూ తెలియజేయాలన్నారు. రూ. 2వేల పింఛన్‌ను రూ. 5 వేలకు పెంచిన విషయాన్ని ప్రతి వృద్ధుడికీ వివరించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పేరిట రూ. మూడు వేలు అందించే కార్యక్రమాన్ని ప్రతి మహిళకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సతీమణి జయతార ఎన్నికల ప్రచారం**

బెల్లంపల్లి, నవంబర్ 17: బెల్లంపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సతీమణి జయతార శుక్రవారం బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. మహిళా అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలకు రూ. 3వేల ఆర్థిక సాయం చేయనున్నారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడవ సారి బెల్లంపల్లిలో దుర్గం చిన్నయ్యను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకురాళ్లు పాల్గొన్నారు.



వేమనపల్లి : బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కోలి వేణుమాధవ్‌రావు

**దేవాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచార జోరు...**

కాసిపేట, నవంబర్ 17 : కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి ఆధ్వర్యంలో భారీగా గులాబీ దండు ప్రచారంలో పాల్గొని ప్రజలకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఓసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఆడె జంగు, మడావి అనంతరావు, గడ్డం పురుషోత్తం, అట్టిపల్లి శ్రీనివాస్, వడ్లూరి మల్లేశ్, సత్యనారాయణ, సిడం రాందాస్, దండవేణి చందు, కైలాస్, అటకపురం రమేశ్, గోరె రవీందర్, రహెమాన్, ఖాసీం, హైదర్, ఖదీర్, మచ్చ అనీల్ తదితరులున్నారు.

**చొప్పరిపల్లి గ్రామస్తుల మద్దతు**

కాసిపేట, నవంబర్ 17 : సోమగూడెం గ్రామ పంచాయతీలోని చొప్పరపల్లి లో సర్పంచ్ కొరికొప్పుల ప్రమీలాగౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారంలో చేశారు. ఈ మేరకు గ్రామస్తులమంతా బీఆర్ఎస్‌కే మద్దతు తెలుపుతామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పెద్ద సముద్రమని, స్వార్థం కోసం డబ్బుల కోసం వేరే పార్టీకి వెళ్లే వారితో బీఆర్ఎస్ ఏ మాత్రం నష్టం లేదని, ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీ ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాగౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బైరగోని సిద్దయ్య, నాయకులు జాడి శివ, వొడ్నాల సత్యనారాయణ, కుక్క రాంచందర్, మాడ గోపాల్, చంద్రగిరి సంపత్, మునిమడుగుల రాజయ్య, కుమ్మరి రాయమల్లు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**దుర్గం చిన్నయ్య గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం**

తాండూర్, నవంబర్ 17 : ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య గెలుపుతోనే బెల్లంపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్‌పర్సన్ మాసాడి శ్రీదేవి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దత్తాత్రేయరావు, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ సతీశ్, నాయకులు రామగోని మహీధర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీలో బానయ్య, దత్తాత్రేయరావు, చౌటపల్లిలో మాసాడి శ్రీదేవి, ముదాం రఘు, మాదారం గ్రామపంచాయతీ పరిధిలో బోడ సతీశ్, రామగోని మహీదర్‌గౌడ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. మూడోసారి కేసీఆర్ సీఎం అయితే ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. పూటకో పార్టీ మారుస్తూ, గంటకో మాట మాట్లాడే గడ్డం వినోద్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. గతంలో చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టి ఆ నియోజక అభివృద్ధిని ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. దుర్గం చిన్నయ్య రెండు సార్లు గెలిచి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో వందల కోట్లు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. ఈ ప్రచారాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

**గంగారంలో ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం**

నెన్నెల, నవంబర్17: నెన్నెల మండలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతున్నది. శుక్రవారం మండలంలోని గంగారం, ఆవుడంగ్రామాలలో ఇంటింటా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. వాడవాడన బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను చూపిస్తూ గతంలో రోడ్లు ఎలా ఉండే ఇప్పుడేలా ఉన్నాయని ఓటర్లకు వివరిస్తున్నారు. ఇంటింటికీ కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చెప్పుతూ అధికారంలోకి రాగానే చేపట్టే పనులపై వివరిస్తున్నారు. అందుబాటులో ఉండే దుర్గం చిన్నయ్య ను గెలిపించాలని డబ్బులు ఇచ్చే వారిని నమ్మవద్దని కోరారు. ఈ ప్రచారంలో ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాగర్ గౌడ్, నాయకులు రాంచందర్, ప్రతాప్‌రెడ్డి, మేకల మల్లేశ్, చీర్ల మొండన్న, తిరుపతి, ఇబ్రహీం, శంకర్, మధు, సర్పంచ్‌లు, ఎంపీటీసిలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిన్నయ్యకు నేతకాని మహర్ కులస్తుల మద్దతు**

నేతకానీల సంపూర్ణ మద్దతూ బెల్లంపల్లి నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్యకే ప్రకటిస్తున్నట్లు నేతకాని మహర్ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్టాల నాగరాజు చెప్పారు. శుక్రవారం నెన్నెలలో విలేకరులతో మట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న నేతకానిలు సంపూర్ణంగా చిన్నయ్యకు మద్దతూ ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నేతకాని బిడ్డా చిన్నయ్య గెలుపునకు కంకణం కట్టుకున్నారన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగిన దుర్గం చిన్నయ్యకు అండగా ఉన్నామని చెప్పారు. కొందరు కావాలని కుట్రలు చేస్తున్నా తమ కుల నాయకుడి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట నాయకులు దుర్గం సిద్ధార్థ దుర్గం కృష్ణస్వామి, రాంచందర్,కోట రాజంచ సంతోష్, బొందయ్య, రాజలింగు, ప్రేమ్, దుర్గయ్య తదితరుల పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**

వేమనపల్లి, నవంబర్ 17 : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఇతర పార్టీల నాయకులు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోలి వేణు మాధవ్‌రావు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గాన్ని దుర్గం చిన్నయ్య అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. వేమనపల్లి మండలంలో వాగులపై వంతెనలు ఏర్పాటు చేసి రవాణా సౌకర్యం మెరుగు పర్చారన్నారు. ప్రజలందరు బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ఆకుల లింగాగౌడ్, మాజీ సర్పంచు రుద్రబట్ల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ కుబిడె వెంకటేశ్, సర్పంచ్ కుబిడె మధుకర్, నాయకులు హమీద్‌ఖాన్, అశోక్‌గౌడ్, మ ధు, బాపు, పోచన్న తదితరులుపాల్గొన్నారు.




కాసిపేట : దేవాపూర్ ప్రచారంలో కదలిన గులాబీ దండు

**బెల్లంపల్లి మండలంలో..**

బెల్లంపల్లిరూరల్, నవంబర్ 17: బెల్లంపల్లి మండలంలోని మండలంలోని మాలగురిజాల ,రంగపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సబ్బని కృష్ణ ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి దుర్గం చిన్నయ్యను గెలిపించాలని కోరారు. ఆకెనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, యువకులు ప్రచారం చేశారు.



కాసిపేట : బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతున్న చొప్పరిపల్లి గ్రామస్తులు



తాండూర్ : చౌటపల్లిలో..



నెన్నెల : గంగారంలో బీఆర్ఎస్ ప్రచారం చేస్తున్న నాయకులు



బెల్లంపల్లి రూరల్ : ప్రచారం చేస్తున్న సబ్బని కృష్ణ



నెన్నెలలో మాట్లాడుతున్న నేతకాని జిల్లా అధ్యక్షుడు నాగరాజు